నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



చెప్పులు లేకుండా
1600 మీటర్ల పరుగు
హోంగార్డు ఉద్యోగం కోసం
వితంతు మహిళ సాహసం
›8



న్యూట్రినోల అన్వేషణకు
'భౌతిక' నోబెల్
బెల్జియం శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ హాల్జెస్‌ను వరించిన ప్రతిష్టాత్మక పురస్కారం
›8

బుధవారం WEDNESDAY 7.10.2026 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | ద్వాదశి

సంపుటి (Volume): 16 ‖ సంచిక (Issue): 103 ‖ వెల (Price) రూ.6.50

బుధవారం, సూర్యోదయం: 6-07, సూర్యాస్తమయం: 6-00. శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు కృష్ణ పక్షం భాద్రపద మాసం తిథి: ద్వాదశి రాత్రి 11-16 వరకు. నక్షత్రం: మఖ రాత్రి 9-41 వరకు. వర్జ్యం: ఉదయం 9-58 నుంచి ఉదయం 11-33 వరకు, పునర్ వర్జ్యం: తెల్లవారుజామున 5-32 నుంచి మర్నాడు ఉదయం 6-02 వరకు. రాహుకాలం: పగలు 12-04 నుంచి పగలు 1-32 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-40 నుంచి పగలు 12-27 వరకు. అమృతకాలం: రాత్రి 7-20 నుంచి రాత్రి 8-53 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



తప్పుడు వార్తకు క్షమాపణ చెప్పాల్సిందే

ఈనాడుకు కేటీఆర్ లీగల్ నోటీసులు

- పాస్‌పోర్ట్ జప్తు అంటూ తప్పుడు కథనం ప్రచురణ
- పారకుల్లో తప్పుడు అభిప్రాయం కలిగించే రాతలు
- కేటీఆర్ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు యత్నం
- వార్తకు ఆధారమైన పత్రాలు, వివరాలు వెల్లడించాలి
- వార్తను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలి
- కేటీఆర్ తరపు న్యాయవాది లలితారెడ్డి డిమాండ్


అది తెలంగాణ వ్యతిరేకత నరనరాన జీర్ణించుకున్న పత్రిక. ఈ ప్రాంతం మీద అసహనం, ఆగ్రహం, అసూయ ఏ మాత్రం దాచుకోని పత్రిక. ఇక్కడి మామిడిపండుకు గుర్తింపు వస్తే.. రసాయనాల విషమంటూ అక్కసు కక్కే పత్రిక. ఇక్కడి చెరువుల్లో మత్స్యసంపద పెరిగితే.. విషం చిమ్మిన పత్రిక. తెలంగాణ ఆవిర్భావం కాగానే శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమ పక్కలు రెండూ ఏపీవేనని ప్రేలిన పత్రిక. తెలంగాణ మీద, ఉద్యమం మీద, ఉద్యమ కారుల మీద చల్లని విషం లేదు. రాష్ట్ర విభజనను నిలువరించడానికి వేయని ఎత్తుగడా లేదు.

తెలంగాణ కరువు కాటకాలతో అల్లాడినా కాసింత జాగనూ ఇవ్వని ఆ పత్రిక.. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పంటల కోసం, నీళ్ల కోసం పొర్లుదండాలు పెట్టేది. ఎక్కువ కాపీల పత్రిక ముసుగులో పచ్చ పార్టీని భుజాన వేసుకొని దశాబ్దాలుగా దాస్యం చేసిన ఆ పత్రికకు బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో తెలంగాణ ధగధగాయమాన ప్రయాణం, గల్లా ఎగ రేసిన స్వాభిమానం జీర్ణం కాలేదు. జాతీయ స్థాయిలో అనేక అవార్డులు రావడంతో నిద్రపట్టక గింజుకున్నది. తెలంగాణకు ఈ వైభవమేందని గొల్లుమన్నది. అందుకే సర్కార్ మారగానే పగ్గాలు పట్టుకున్న పచ్చపార్టీ మానసపుత్రుడి మీద మనసు పారేసుకున్నది. ప్రేమ జల్లుల్లో తడిసి ముద్దవుతున్నది. బాబు ప్రియశిష్యుడిని ప్రసన్నం చేసుకునేందుకు అడ్డగోలు కతలు పడుతున్నది. అందులో భాగంగా పీఆర్వోలు వండివార్చిన కథనాలను ప్రీతి పూర్వకంగా అచ్చేస్తూ వస్తున్నది. అయితే పాపాలు పండే కాలం ఒకటి వస్తుంది. అప్పుడు దొరికిపోక తప్పదు. అదే రీతిలో కేటీఆర్ మీద కథనం అచ్చేసి దొరికిపోయింది. కోర్టు వ్యవహారాలకు వక్రీకరణలు జోడించి పట్టుబడింది! ఇపుడు ఫుట్‌బాల్ ఆడుకునే చాయిస్ కేటీఆర్‌ది! వ్యవస్థలన్నీ సర్కార్ చెప్పచేతల్లో ఉండవచ్చు. వాటితో సర్కార్, దాని తైనాతీలు ఏ చాకిరీ అయినా చేయించుకోనూవచ్చు. సిగ్గు లేకుండా ఆ వ్యవస్థలు వీళ్ల చెప్పులు మోయనూవచ్చు. కానీ దేశంలో న్యాయవ్యవస్థ మాత్రం ఇంకా నిటారుగా, నిజాయితీగా తలెత్తుకొనే ఉంది. రేపు దానిముందు తల దించుకుని, చేతులు కట్టుకుని నిలబడేందుకు ఆ పత్రిక సిద్ధం కాక తప్పదు!! తప్పదు!!

హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ): తన పాస్‌పోర్టును తాత్కాలికంగా జప్తు చేయాలని ఏసీబీ ప్రత్యేక కోర్టు ఆదేశించినట్టు ఈనాడు దినపత్రికలో తప్పుడు వార్త ప్రచురించినందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) ఆ పత్రికకు లీగల్ నోటీసు జారీచేశారు. సెప్టెంబర్ 29న 'కేటీఆర్ సహా పలువురి పాస్‌పోర్టులు తాత్కాలిక జప్తునకు ఆదేశం' శీర్షికతో ప్రచురితమైన ›3వ పేజీలో



'టు-లెట్'కూ బాదుడు




'ట్రూ-అప్'తో వడ్డన

- మిస్సింగ్ ప్రకటనలు, టోర్నమెంట్లు, సామాజిక కార్యక్రమాలకూ చార్జీలు
- క్యూర్ పరిధిలో ప్రకటన బోర్డులకు రేవంత్ సర్కార్ కొత్త నిబంధనలు
- హైదరాబాద్ వాసులకు పన్ను వాత
- నాలుగు క్యాటగిరీలుగా విభజన..
- ప్రాంతానికో రేటు చొప్పున వడ్డన
- రోజూ 100 నుంచి 500 వరకు ఫీజు
- అనుమతి లేకుంటే భారీగా పెనాల్టీలు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో సంక్షేమం మాట దేవుడెరుగు.. పన్నులు, రుసుముల రూపంలో రేవంత్ సర్కార్ ప్రజల నడ్డి విరిచే చర్యలకు దిగుతున్నది. ఇప్పటికే రిజిస్ట్రేషన్ విలువ, ఆస్తిపన్ను మోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న గ్రేటర్ ప్రజలపై తాజాగా 'అడ్వర్టైజ్‌మెంట్ నిబంధనల' పేరిట సరికొత్త భారాన్ని మోపనున్నది. చివరికి సొంతింటికి 'టు-లెట్' బోర్డు తగిలించాలన్నా, మనుషులు మిస్సింగ్ అయ్యారని పోస్టర్ వేయాలన్నా, సామాజిక కార్యక్రమాల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నా ప్రభుత్వానికి రుసుము చెల్లించాల్సిందేనని ఆంక్షలు విధించింది. క్యూర్ (జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ) పరిధిలో ›10వ పేజీలో

- విద్యుత్తు వినియోగదారులపై 5,420 కోట్ల చార్జీల భారం
- 'సర్దుబాటు' ముసుగులో కాంగ్రెస్ సర్కార్ షాక్
- మినహాయింపునకు అవకాశమున్నా ససేమిరా
- గతంలో ట్రూ-అప్ చార్జీలకు బీఆర్ఎస్ సర్కార్ నో
- చార్జీలు పెంచలేదంటూనే నడ్డి విరుస్తున్న కాంగ్రెస్
- రేవంత్ ప్రభుత్వ నిర్ణయంపై మండిపడుతున్న ప్రజలు

హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని విద్యుత్తు వినియోగదారులపై కాంగ్రెస్ సర్కార్ ట్రూ అప్ చార్జీల భారం మోపింది. రూ.5,420 కోట్లను వినియోగదారులపై వడ్డించింది. ఇప్పటికే ఓవైపు కోతలతో ప్రజలు, రైతులు అల్లాడుతుంటే.. ఇప్పుడు ట్రూ అప్ చార్జీల రూపంలో సర్కార్ వాతలు పెట్టింది. వాస్తవానికి ట్రూ అప్ భారం నుంచి ప్రజలకు మినహాయింపు ఇవ్వచ్చు. ఏపీ సర్కార్ తరహాలో ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే చెల్లించవచ్చు. గతంలో బీఆర్ఎస్ సర్కార్ సైతం వినియోగదారులపై చార్జీల భారం ›10వ పేజీలో



ఎర్రవల్లి అసైన్డ్ భూమిని అర్హులకు పంచండి

- సర్వే నంబర్-325 భూములపై సీఎం రేవంత్ ఆదేశం
- 388 ఎకరాలకు 343 ఎకరాలు ఉందన్న అధికారులు
- 45 ఎకరాలు ఎక్కడున్నాయో తేల్చాలన్న ముఖ్యమంత్రి
- ఆ భూమి రోడ్డు, చెరువులు, కాలువ నిర్మాణంలో పోయిందని నివేదించిన రెవెన్యూ యంత్రాంగం
- అయినా ఎర్రవల్లి, శివారు వెంకటాపూర్ రైతులకు నోటీసులు ఇవ్వాలంటూ ఆదేశించిన రేవంత్‌రెడ్డి
- కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు సైతం..!

హైదరాబాద్, అక్టోబర్ 6(నమస్తే తెలంగాణ): ఎర్రవల్లి గ్రామ పరిధిలోని 325 సర్వే నంబర్‌లోని అసైన్డ్ భూమిని అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల భూముల అంశంపై సమీక్ష నిర్వహించారు. ఇటీవల రెండు గ్రామాల్లో నిర్వహించిన సర్వే వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. ఎర్రవల్లి గ్రామ పరిధిలో సర్వే నంబర్ 325లో మొత్తం 388 ఎకరాల భూమికి గాను, రెవెన్యూ అధికారుల సర్వేలో 343 ఎకరాలు ఉన్నట్టు గుర్తించారని అధికారులు తెలిపారు. మిగిలిన ›7వ పేజీలో

కరువులో దుబారా ప్రకటనలకు 500 కోట్లు!

- 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు భారీ ప్రచారం ›13
- విదేశాల్లోప్రచారానికి 350 కోట్లు వ్యయం
- స్వదేశంలో పబ్లిసిటీకి మరో 150 కోట్లు

కరెంట్ కోతలు, బిల్లుల వాతలు

- 5,420 కోట్ల ట్రూ-అప్ భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి
- లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడుతాం ›10
- బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్ హెచ్చరిక



55 వేలు వాపస్ ఇచ్చిన మెడికవర్

పెన్షనర్ కుటుంబానికి తిరిగి చెల్లించిన దవాఖాన

హెల్త్ కార్డు ఉన్నా నగదు వసూలుపై పెన్షనర్ల ఆగ్రహం

నగదు రహిత వైద్యం అందించాలని డిమాండ్ ›2

'నమస్తే తెలంగాణ'కు కృతజ్ఞత తెలిపిన కుటుంబం

కేబుల్ టెండర్లలో మేతకు రెడీ!



- మినిస్టర్ టెన్ పర్సెంట్ స్కెచ్.. నగరంలో మకాం వేసిన బడా కంపెనీల ప్రతినిధులు
- టెండర్లు తమకేనంటున్న పెద్ద కంపెనీలు
- యూజీసీ పనుల సబ్‌కాంట్రాక్టుల కోసం స్థానిక కాంట్రాక్టర్లతో మంతనాలు, ఫోన్లు
- టెండర్ నిబంధనలను మార్చిన డిస్కమ్
- బిడ్ అర్హత కోల్పోయిన రాష్ట్ర కాంట్రాక్టర్లు
- కొందరి కోసమే మార్పులు అని ఆరోపణలు
- పొరుగు రాష్ట్ర ముఖ్యనేత నియోజకవర్గానికి సంబంధించిన కంపెనీకి లబ్ధి కోసమేనా?

హైదరాబాద్‌లో అండర్‌గ్రౌండ్ కేబుల్ టెండర్ల ప్రక్రియ మొదలైనప్పటి నుంచీ నగర కాంట్రాక్టర్లకు వేరే రాష్ట్రాలకు చెందిన పెద్ద కంపెనీల ప్రతినిధుల నుంచి ఫోన్లు వస్తున్నాయి. టెండర్లకు సంబంధించి కార్యాచరణ మొదలైననాటి నుంచే టీజీఎన్పీడీసీఎల్‌కు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ కాంట్రాక్టర్లలో హడావుడి నెలకొన్నది. యూజీ కేబులింగ్‌కు సంబంధించిన టెండర్లు తమకే వస్తాయంటూ కొందరు బడా కంపెనీల ప్రతినిధులు స్థానిక కాంట్రాక్టర్లతో మంతనాలు జరుపుతున్నారు. తమకు సబ్ కాంట్రాక్ట్ పనులు చేయాలంటూ ఒప్పందాలు కుదుర్చుకోవడానికి హైదరాబాద్‌లోనే మకాం వేసినట్టు తెలిసింది.


హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ): స్థానిక కాంట్రాక్టర్లకు పనులు దక్కకుండా, నిబంధనలు మార్చారు. పొరుగు రాష్ట్రాల కంపెనీలకు టెండర్లు దక్కేలా చర్యలు చేపట్టారు. భూగర్భ కేబుల్ టెండర్లలో పర్సంటేజీల కోసమే ఇదంతా చేస్తున్నారన్న ప్రచారం జరుగుతున్నది. 'హైదరాబాద్‌లో యూజీ కేబుల్ వేయాలి.. పనులు చేస్తావా.. గతంలో ఉన్న రేట్లతోనే మాట్లాడుకుందాం' అంటూ ఇటీవల ప్రీ బిడ్డింగ్‌కు వచ్చిన సందర్భంలో కొన్ని ›2వ పేజీలో

రేవంత్ సర్కార్‌కు మళ్లీ ఎదురుదెబ్బ



- అక్రమాలు బయటపెట్టినందుకు బీఆర్ఎస్ నేత క్రిశాంక్‌పై అక్రమ కేసు
- జైలుకు పంపాలని సర్కార్ పన్నాగం
- ఉదయం అరెస్ట్.. మధ్యాహ్నం కోర్టుకు
- కోర్టుకు తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు
- పోలీసుల రిమాండ్ అభ్యర్థనను తిరస్కరించిన న్యాయస్థానం
- బెయిల్ మంజూరు.. ఆపై విడుదల
- కీలుబొమ్మ రేవంత్‌ను అదుపులో పెట్టుకో రాహుల్!.. కేటీఆర్ వార్నింగ్

హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ)/కంటోన్మెంట్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబసభ్యుల అవినీతి, అక్రమ దందాలను ఆధారాలతో బయటపెట్టిన బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్‌ను ఎలాగైనా అరెస్టు చేసి జైలుకు పంపించాలనుకున్న కాంగ్రెస్ నేతల పాచిక పారలేదు. రేవంత్ సర్కార్‌కు మళ్లీ కోర్టులో ఎదురుదెబ్బే తగిలింది. గతంలో కూడా ఇలాగే క్రిశాంక్‌ను జైలుకు పంపాలని ప్లాన్ చేసినా.. కోర్టు ›3వ పేజీలో







'సర్'పై సమరం

నీతీనీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఇండియా కూటమి నేతలు ఢిల్లీలో నిరసనకు దిగారు. పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ప్రదర్శన చేపట్టారు. వారిని మధ్యలోనే అడ్డుకున్న పోలీసులు.. రాహుల్, అఖిలేశ్ సహా ఎంపీలను అరెస్టు చేశారు.



బుల్డోజర్ విధ్వంసం

సీఎం ఇలాకాలో మరోసారి ఇండ్లపైకి బుల్డోజర్లు గర్జించాయి. కోస్గిలో బాధితులు ఇండ్లలో ఉండగానే కూల్చివేతకు దిగాయి. నోటీసులేవీ ఇవ్వకుండా, కనీసం ఇంట్లోని వస్తువులు తీసుకునే అవకాశమూ ఇవ్వకుండా కూల్చివేతలకు దిగాయి. కన్నీటిపర్యంతమైన బాధితులు సర్కార్‌కు శాపనార్థాలు పెట్టారు.

పోలీసుల వేధింపులకు సామాన్యుడు బలి



- ఒంటికి నిప్పంటించుకున్న సుధాకర్ మృతి
- ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే: వేముల
- ఆందోళ నలతో అట్టుడికిన భీమ్‌గల్ పట్టణం
- ఎమ్మెల్యే భూపతిరెడ్డిని అడ్డుకున్న జనం

భీమ్‌గల్, అక్టోబర్ 6: నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ పోలీస్టేషన్‌లో ఆత్మహత్యకు యత్నించిన పొలాస సుధాకర్ (57) చికిత్స పొందుతూ మంగళవారం దవాఖానలో తుదిశ్వాస విడిచాడు. భీమ్‌గల్‌లోని దేవాంగగల్లీకి చెందిన పొలాస సుధాకర్ బస్‌స్టాండ్‌లో చాయ్ హోటల్ నిర్వహిస్తూ, అందులోనే సిగరెట్లు, పాన్ మసాలాలు అమ్ముకుని జీవనం సాగించేవాడు. అతడిపై ఇటీవల పోలీసులు పెట్టీ కేసులు నమోదు చేశారు. జరిమానా చెల్లించేందుకు సోమవారం ఠాణాకు వెళ్లగా కోర్టుకు వెళ్లాలని ›7వ పేజీలో